ప్రవేశాల కోసం సీవోఈ పరీక్ష

సోన్, ఫిబ్రవరి 2: సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 4న పరీక్ష నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే ఈ పరీక్షకు విద్యార్థులు సకాలం లో హాజరవ్వాలని కోరారు.

భైంసా, ఫిబ్రవరి, 2: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు సీవోఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బీ సుమలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. హాల్‌టికెట్‌లో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, భైంసా, బాసర ఉన్నవారు భైంసాలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ఓల్డ్ సరస్వతీ జూనియర్ కళాశాలకు రావాలన్నారు. హాల్ టికెట్‌లో వివరాలు తప్పుగా ఉంటే సంబంధిత ఆధారాలతో హాజరు కావాలన్నారు. సందేహాలుంటే 7995010575, 9642200405 నంబర్లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మామడ,ఫిబ్రవరి 2: మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల అధ్యక్షురాలు రాథోడ్ అమృత అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో నివేదికలతో హాజరవ్వాలని ఆయన కోరారు.

రేపు కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 2: నిర్మల్ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు రాజబహదూర్ వెంకట్రామ్ రెడ్డి సంక్షేమ సంఘంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, కార్యదర్శి పోతారెడ్డి ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ సొసైటీ ప్రాథమిక సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

11న మహిళా శక్తి సమ్మేళనం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 2: నిర్మల్ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 11న ఉదయం 9.45 గంటలకు మహిళా శక్తి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళల్లో చైతన్యం నింపడం, భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, దేశ సమగ్ర అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, వివిధ రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం వంటి అంశాలపై ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబర్ విజయ భారతి హాజరువుతున్నారని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

సోన్, ఫిబ్రవరి 2: సోన్ మండలంలోని గంజాల్ టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో వాహనదారులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు డాక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ప్రణయ్‌చందర్, టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 2 ః పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని డీఈవో రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వడ్యాల్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ఇన్‌చార్జి హెచ్ఎం భూషణ్, సీఆర్పీ సుధాకర్ ఉన్నారు.

ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ

గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేకాధికారులు బాధ్యతలు తీసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు శుక్రవారం నుంచే విధుల్లో చేశారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇక మండలాల వారీగా స్పెషల్ ఆఫీసర్లు వీరే..

కడెం: బాధ్యతలు స్వీకరిస్తున్న జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్

ముధోల్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రత్యేకాధికారి

నిర్మల్ మండలంలో..

సోన్, ఫిబ్రవరి 2: నిర్మల్ మండలంలోని అక్కాపూర్, కొండాపూర్ జీపీలకు సాయిరాం, అనంతపేట్, ఎల్లరెడ్డిపేట్‌కు సంతోష్, భాగ్యనగర్, మేడిపెల్లిలకు వినోద్‌బాబా, చిట్యాల్, తల్వేద గ్రామ పంచాయతీలకు డాక్టర్ ప్రియాంక, రాణాపూర్, డ్యాంగాపూర్‌కు శ్రీనివాస్‌రావు, కొట్ల, ముఠాపూర్‌కు అభినయ్, లంగ్డాపూర్ మహేశ్, వెంగ్వాపేట్‌కు సునీత, ముజ్గి, తాంశ గ్రామాలకు గురునాథం, నీలాయిపేట్, ఎల్లారెడ్డిపేట్‌కు దేవేందర్, న్యూపోచంపాడ్, రత్నాపూర్‌కాండ్లీ వసంత్‌రావును నియమించగా, బాధ్యతలు చేపట్టారు.

సోన్ మండలంలో...

గంజాల్, సాకెర గ్రామ పంచాయతీలకు ఎన్.జ్యోతి, జాఫ్రాపూర్, సిద్ధులకుంట శివరాజ్, కడ్తాల్, సోన్‌కు ఖలీం అహ్మద్, కూచన్‌పెల్లి, సంగంపేట్ గణేశ్, లోకల్ వెల్మల్, మాదాపూర్‌కు జీ వినోద్‌కుమార్, న్యూబొప్పారం, న్యూవెల్మల్ రాజమల్లు, పోచంపాడ్, పాక్‌పట్ల మోహన్‌రెడ్డిని నియమించారు.

సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్, ఫిబ్రవరి 2: జామ్, మహవీర్‌తండా, హన్మాన్ తండాలో ఎంపీడీవో సరోజ, కొట్ల(బి), జౌళిలో తహసీల్దార్ శ్రీదేవి, అడెల్లి, రవీంద్రనగర్‌లో డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఆలూర్, చించోలి(బి)లో ఏవో రాజశేఖర్‌రెడ్డి, వంజర్, బీరవెల్లిలో సూపర్‌డెంట్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, బోరిగాం, సాయినగర్‌లో పశువైద్యాధికారి ముక్త్యార్, మల్లక్‌చించోలి, యాకర్‌పల్లిలో పశువైద్యాధికారి జమీల్‌ఖాన్, ధనిలో ఇరిగేషన్ ఏఈఈ మిరాజోద్దీన్, దుప్యాతండా, ఇప్పచెలిమిలో పీఆర్ ఏఈఈ శరత్, గోపాల్‌పేట్, సోనాపూర్‌లో ఎంఈవో మధుసూదన్, కంకెట, వైకుంఠాపూర్‌లో ఏఈఈ మధుపాల్, కుప్టి, పొన్‌కూర్‌లో డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, లింగాపూర్ తండా, పెండల్‌దరిలో డిప్యూటీ ఈఈ తుకారాం, ప్యారమూర్, తండా(జీ)లో ఎంపీవో తిరుపతిరెడ్డి, పొట్య, రాంసింగ్‌తండాలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ప్రకాశ్, నాగాపూర్, సారంగాపూర్‌లలో మత్స్యశాఖ ఏడీ గంగాధరయ్య బాధ్యతలు స్వీకరించారు. వీరిని ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సన్మానించారు.

పెంబి మండలంలో..

పెంబి, ఫిబ్రవరి 2: పెంబి, నాగాపూర్, వేణునగర్ గ్రామ పంచాయతీలకు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, పుల్గంపాండ్రి, తాటిగూడ, లోతోర్యతాండ గ్రామాలకు తహసీల్దార్ లక్ష్మణ్, కిష్టునాయక్ తండా, పెంబి తండా గ్రామాలకు పశువైద్యాధికారి విజయ్, ఇటిక్యాల, శెట్‌పల్లి, జంగన్‌గూడ గ్రామాలకు పంచాయతీరాజ్ డీఈఈ కమలాకర్, మందపల్లి, పస్పుల, హరిచంద్‌తాండ, కోరకంటి గ్రామాలకు ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, గుమ్మెంగ్లాపూర్, దొందారి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ విష్ణు, అంకెనా, కర్ణంలొద్ది గ్రామాలకు గ్రామాలకు ఇరిగేషన్ ఏఈఈ ఉదయ్‌కుమార్, వెంకంపోచంపాడ్, పోచంపల్లి గ్రామాలకు డీటీడీవో అంబాజీ, కోశగుట్ట, యాపల్‌గూడ, రాంనగర్ గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ లచ్చిరాంను నియమించారు.

కుంటాల మండలంలో..

కుంటాల, ఫిబ్రవరి, 2 : కుంటాల జీపీకి తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, అంబకంటి తండాకు డీటీ నరేశ్ గౌడ్, ఓలా, సూర్యపూర్ గ్రామాలకు ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, లింబా (కే), లింబా (బీ) గ్రామాలకు ఎంపీవో అబ్దుల్ రహీం, కల్లూర్, అందకూర్ జీపీలకు ఏవో సోమలింగా రెడ్డి, విట్టాపూర్, పెంచికల్‌పాడ్‌లకు ఎంఈవో ముత్యం, అంబకంటికి అన్నపూర్ణ, దౌనెల్లికి జే. ప్రకాశ్, అంబుగాం, మెదన్‌పూర్‌కు శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.

దస్తురాబాద్ మండలంలో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 2: దస్తురాబాద్, పెర్కపల్లె, ఆకొండ పేటకు ఎంపీడీవో విజయ్ భాస్కర్, మున్యాల, దేవునిగూడెంలకు తహసీల్దార్ ఎండీ జాకీర్, బుట్టాపూర్, మల్లాపూర్ గొండు గూడెం, గొడిసేర్యాలకు ఎంపీవో అనిల్ కుమార్, భూత్కూర్ సుపర్‌డెంట్ గోపాల్ కిషన్, మున్యాల తండా,ఎర్రగుంట డిప్యూటీ తహసీల్దార్‌కి ,రేవోజీపేట,గొడిసేర్యాల గొండు గూడెం(జీ) గ్రామ పంచాయతీలకు పశువైద్యాధికారిని నియమించగా బాధ్యతలు స్వీకరించారు.

ముధోల్ మండలంలో..

ముధోల్, ఫిబ్రవరి 2 : ముధోల్‌కు జాదవ్ చందు, చించాల, ఎడ్‌బిడ్, తరోడా ఎంపీవో అమీర్‌ఖాన్, ఎడ్‌బిడ్ తండా, వెంకటాపూర్, చింతకుంటకు నాయబ్ తహసీల్దార్ రామారావు, వడ్తాల్, కారేగాం, బోరిగాంలకు తహసీల్దార్ అతిఖోద్దీన్, ముద్గల్, రాంటెక్‌కు ఎంపీడీవో సురేశ్ బాబును నియమించగా, బాధ్యతలు స్వీకరించారు.

మామడ మండలంలో..

మామడ, ఫిబ్రవరి 2: మండలంలోని కిషన్‌రావు పేట్, పరిమండల్ గ్రామాలకు శ్రీలత(జిల్లా మేనేజర్ ఫారసరఫరాల శాఖ), జగదాంబతండా,జైరాంతండా గ్రామాలకు మల్లికార్జున్(సీపీవో), అరెపెల్లి, తోటిగూడ గ్రామాలకు డా.ఓంప్రకాశ్(మండల పశువైద్యాధికారి), గాయిడ్‌పెల్లి, మొండిగుట్ట, తాండ్ర గ్రామాలకు సర్పరాజ్(ఎమ్మార్వో), బూరుగుపెల్లి, వాస్తవపూర్, రాశిమెట్ల గ్రామాలకు సంజయ్(పీఆర్ ఏఈ), కొరిటికల్,లింగగాపూర్, న్యూలింగంపెల్లి గ్రామాలకు నాగరాజు(ఏవో), కప్పన్‌పెల్లి, దిమ్మదుర్తి, రాయదారి గ్రామాలకు సంతోష్(డీటీ), మామడ, న్యూసాంగ్వి, మామడ గ్రామాలకు రమేశ్ (ఎంపీడీవో), అనంతపేట్, బండల్ ఖానాపూర్, పోతారం గ్రామాలకు గోవర్ధన్(ఎంపీవో),ఆదర్శనగర్,కమల్‌కోట్, నల్దుర్తి గ్రామాలకు రమేశ్(డీఎల్పీవో) బాధ్యతలు స్వీకరించారు.

కడెం మండలంలో..

కడెం, ఫిబ్రవరి 2: మండలంలోని ఇస్లాంపూర్, ఉడుంపూర్, కల్లెడ గ్రామాలకు నీటిపారుదలశాఖ ఏఈ కే గణేశ్, చిట్యాల్, బెల్లాల్, పెద్దబెల్లాల్ పంచాయతీలకు డీఎస్సీడీవో రాజేశ్వర్‌గౌడ్, నవాబుపేట, అంబారిపేట, పాండ్వాపూర్ గ్రామాలకు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, నచ్చన్‌ఎల్లాపూర్, నర్సాపూర్‌కాలనీ జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్, కొత్తమద్దిపడగ, మద్దిపడగ, లక్ష్మీసాగర్ గ్రామాలకు డీఆర్డీవో విజయలక్ష్మి, గంగాపూర్, రాణిగూడ, కొర్రతండా గ్రామాలకు ఏఈ విఠల్, పెద్దూర్, కొండుకూర్, కన్నాపూర్ గ్రామాలకు తహసీల్దార్ సుజాతరెడ్డి, ధర్మాజిపేట, ఎలగడప, దిల్దార్‌నగర్ గ్రామాలకు ఏవో సంధ్యారాణి, సారంగపూర్, మాసాయిపేట, లింగాపూర్ గ్రామాలకు ఏఈఈ రవికుమార్, అల్లంపల్లి, బాబానాయక్‌తండా గ్రామాలకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ విజయ్‌కుమార్‌ను నియమించారు. వీరు బాధ్యతలు స్వీకరించారు. వారిని మాజీ సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, ఫిబ్రవరి 2: భైంసా మండలంలోని దేగాం, కామోల్‌లో ప్రత్యేకాధికారులుగా నియమితులైన ఎంపీడీవో గోపాలకృష్ణా రెడ్డి, ఎంఈవో సుభాష్‌ను మాజీ జడ్పీటీసీ సూర్యకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొబ్బిలి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నర్సారెడ్డి, నాయకులు అమేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భోజన్న, మాజీ సర్పంచ్ ప్రవీణ్ శాలువా కప్పి ఆహ్వానించారు.

లక్ష్మణచాంద మండలంలో..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 2: మండలంలోని బాబాపూర్, కనకాపూర్, తిర్‌పెల్లి గ్రామాలకు ఎంపీవో నసీరోద్దీన్, బోరిగాం, ధర్మారం గ్రామాలకు ఏఈ క్రాంతి కుమార్, చామన్‌పెల్లి, చింతల్‌చాందలకు నాయబ్ తహసీల్దార్ వీ గంగాధర్, రాచాపూర్, న్యూకంజర్‌కు ఆర్‌ఆండ్‌బీ ఏఈ అంజనేశ్వర్, లక్ష్మణచాంద గ్రామానికి తహసీల్దార్ శ్రీలత, మల్లాపూర్, పార్‌పెల్లిలకు పశువైద్యాధికారి అజయ్ కుమార్, మునిపెల్లి, పొట్టపెల్లి(కే) గ్రామాలకు మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్, నర్సాపూర్(డబ్ల్యూ), పీచరలకు నీటిపారుదల శాఖ ఏఈ మధుకర్, వడ్యాల్ తండా, వడ్యాల్ గ్రామాలకు ఎంపీడీవో శేఖర్ నియమితులయ్యారు.

దిలావర్‌పూర్ మండలంలో..

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 2: గ్రామాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏవో స్రవంతి అన్నారు. గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు ఆడెపు తిరుమల, శ్రీనివాస్, ప్రత్యేకాధికారులు ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్ ఉన్నారు.

తానూర్ మండలంలో..

తానూర్, ఫిబ్రవరి 2: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు తీసుకున్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

నేడు సరఫరాలో అంతరాయం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 2: పట్టణంలోని ఆదర్శనగర్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఏ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందని తెలిపారు. పట్టణంలోని ఈదిగాం, రాంనగర్, భాగ్య నగర్, సిద్ధాపూర్, గాయత్రీపురం తదితర కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుంటాల, ఫిబ్రవరి 2: విద్యుత్ లైన్ల మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 33/11 కేవీ కుంటాల, 33/11 కేవీ గొల్లమాడ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ముధోల్, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వైర్లు, స్తంభాల మరమ్మతుల నేపథ్యంలో సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వినతి పత్రం అందజేత

భైంసా, ఫిబ్రవరి, 2: పట్టణంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమృతకు శుక్రవారం ఏబీవీపీ నాయకులు వినతి పత్రం అందించారు. నగర కార్యదర్శి చంద్రకాంత్ మాట్లాడుతూ మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణం కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అదనపు బస్సులు నడిపించాలని కోరారు. లేకుంటే నిరసన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్ శశి, చంద్రగిరి, శివకుమార్, ప్రకాశ్, తదితరులున్నారు.

విద్యార్థి ఎంపిక

కుశాల్

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 2: మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఆధ్యపాధ్య ఎంపిక పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన కుశాల్ ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీ భూమన్న, సంజీవ్ తెలిపారు. ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు మహారాష్ట్రలో ని ర్వహించే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొం టాడని చెప్పారు. కుశాల్‌ను పలువురు అభినందించారు.

సేవలు మరువలేనివి

భైంసా, ఫిబ్రవరి 2: రాంజీ అంబేద్కర్ సేవలు మరువలేనివని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షుడు ప్రసన్నజిత్ ఎమ్లె అన్నారు. భైంసాలోని ఏపీ నగర్, రాహుల్‌నగర్, బుద్ధవిహార్‌లో రాంజీ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాహుల్, అక్షయ్, భుజంగ్ రావు, ఏక్‌నాథ్, గణేశ్ ఉన్నారు.

పేస్కేల్‌ను అమలు చేయాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 2: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు రాష్ట్రప్రభుత్వం పేస్కేల్‌ను అమలు చేయాలని నిర్ణయించడం అభినందనీయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 18 ఏండ్లుగా డీఆర్డీవోలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించినందునా, దీన్ని వెంటనే అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు.

సమస్యలు పరిష్కరించాలి

భైంసా, ఫిబ్రవరి 2: ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని బీసీ ప్రజా సంఘాల నాయకులు సుంకెట పోశెట్టి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధి కరువై ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రజా భవన్ ఎదుట గురువారం ఓ డ్రైవర్ తన ఆటోను తగలబెట్టుకొని నిరసన తెలిపాడని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా త్వరలో వీరి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. లేకుంటే ఆటో డ్రైవర్ల కుటుంబాలతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

రేపు కవి సమ్మేళనం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 2: ప్రజాకవి గద్దర్ జయంతి సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్మల్‌లో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు నేరేళ్ల హన్మంతు ఒక ప్రకటన లో తెలిపారు. పట్టణంలోని స్థానిక లయన్స్ క్లబ్‌లో సాయంత్రం నా లుగు గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి తెలంగాణ రచ యితలు, మేధావులు హాజరుకావాలని కోరారు.

దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 2: జిల్లా కేంద్రంలోని కన్బా తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పల్లవి ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ తెలుగు ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉందని పేర్కొన్నారు. ఆరు నెలల ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన ఈ పోస్టును భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 6న సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంఏ తెలుగు, మెథడాలజీ, బీఈడీ పూర్తి చేసిన మహిళలకు మాత్రమే అవకాశం ఉంటుంద, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



సీఎస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న టీఎన్జీవో నాయకులు

సీఎస్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 2: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు నిర్మల్ టీఎన్జీవో అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఆమె స్థానిక అటవీ శాఖ గెస్ట్ హౌజ్‌కు వచ్చారు. ఉద్యోగులకు గత నెల వేతనాలను ఈనెల 1న జమ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. టీఎన్జీవో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, మెడికల్ రియింబర్స్‌మెంట్ కూడా సకాలంలో అందేటట్లు చూడాలని కోరారు. ఉద్యోగులకు అన్ని విధాలా చేయూతనందించేందుకు కృషి చేస్తామన్నారు.

పాఠశాల తనిఖీ

విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న సభ్యులు

సోన్, ఫిబ్రవరి 2: సోన్ మండలంలోని గంజాల్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం రాష్ట్రస్థాయి బృంద సభ్యులు తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను రాష్ట్రస్థాయి బృంద సభ్యులు చారి, నర్సింహాచారి, హర్ష చదివించారు. విద్యార్థుల ప్రదర్శనలు వారిని ఆకట్టుకున్నాయి. దీంతో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమేశ్‌బాబు, ఉపాధ్యాయులు సునిత, రత్నమాల, బీ రమీల పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

భైంసా, ఫిబ్రవరి 2: పట్టణంలోని గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడు ఆరె రాజుకు ఇటీవల అవార్డు రావడంతో తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గుమ్ముల అశోక్ మాట్లాడుతూ ఆరె రాజు మరన్ని అవార్డులు, సత్కారాలు పొందాని ఆకాంక్షించారు. సభ్యులు కుంట శ్రీనివాస్, బామ్ని దత్తు, అధ్యాపకులు మురళి, మధు, తదితరులున్నారు.

జిల్లా సంక్షేమాధికారిణిగా నాగమణి

సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 2: నిర్మల్ జిల్లా సంక్షేమాధికారిణిగా సీడీపీవో నాగమణి బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి జిల్లా సంక్షేమాధికారి రమేశ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఆమెను కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకం

ముధోల్, ఫిబ్రవరి 2: ముధోల్ గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌గా రాజేందర్ చేసిన సేవలు కీలమని ముధోల్ మున్నురుకాపు సంఘం సభ్యులు పేర్కొన్నారు. ముధోల్‌లోని మున్నురుకాపు సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ పథకాలు గ్రామస్తులకు అందేలా ఆయన కృషి చేశారని కొనియాడారు. మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దస్తురాబాద్,ఫిబ్రవరి 2 : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పం చ్ నిమ్మతోట రాజమణిశివయ్య దంపతులను పద్మశాలీ సంఘం నాయకులు, సభ్య లు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మనోధైర్యంతో ఉండాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 2 : ప్రకృతి విపత్తు సమయంలో మనో ధైర్యంతో ఉండాలని ఎన్డీఆర్ఎఫ్ టీం ఇన్‌స్పెక్టర్ నంది పేర్కొన్నారు. శుక్రవారం గొడిసేర్యాల, భూత్కుర్, మున్యాల గ్రామాల్లో పర్యటించారు. గొడిసేర్యాలలో ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రకృతి విపత్తుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రజలకు భూకంపాలు వచ్చినప్పుడు, గుండెపోటుకు గురైనపుడు, సీపీఆర్ ద్వారా ప్రాణాలను రక్షించే విధానాన్ని, ప్రళయాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీవో అనిల్‌కుమార్, ఆర్ఐ గంగన్న, మాజీ ఉప సర్పంచ్ మాణిక్‌రావు , తదితరులు పాల్గొన్నారు.



చిన్నారిని అభినందిస్తున్న స్కూల్ నిర్వాహకులు

నృత్య ప్రదర్శనలో చిన్నారి ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 2: నిర్మల్ పట్టణంలోని వాసవి వరల్డ్ పాఠశాలలో యూకేజీ చదువుతున్న సాన్వి మాల్వే ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ చూపి ద్వితీయ బహుమతి అందుకుంది. విద్యార్థి ప్రతిభను గుర్తించిన పాఠశాల యాజమాన్యం సాన్విని అభినందించారు. స్కూల్ డైరెక్టర్ జగదీశ్ రెడ్డి, లింగారెడ్డి, తదితరులున్నారు.

ఇబ్బందుల్ల